ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

## హెూం మంత్రిత్వ శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన బండి సంజయ్



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూన్ 13:** హెూం మంత్రిత్వ శాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. మంత్రిత్వ శాఖ సిబ్బంది నూతన మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి నిత్యానంద రాయ్ పాల్గొన్నారు. రాయ్ , బండి సంజయ్ కూడా కౌగిలించుకున్నారు. ఈ కార్యక్రమానికి హంపి మఠం శ్రీ విరూపాక్ష విద్యారణ్య మహాసంస్థానం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ జగద్గురు విద్యారణ్య భారతి స్వామీజీ కూడా హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హెూంమంత్రి అమీ షాల మార్గదర్శకత్వంలో దేశ భద్రత కోసం తనను తాను అంకితం చేసుకోవడానికి ఎదురుచూస్తున్నానని చెప్పారు.



## కేంద్రమంత్రులుగా బాధ్యతలు చేపట్టిన కిషన్ రెడ్డి, బండి సంజయ్



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూన్ 13:** కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు గురువారం కేంద్రమంత్రులుగా బాధ్యతలను స్వీకరించారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా కిషన్ రెడ్డి బాధ్యతలు చేపట్టగా.. ఢిల్లీలోని హెూంశాఖ కార్యాలయంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... మోదీ హయాంలో కోతలు లేకుండా విద్యుత్‌ను అందిస్తున్నట్లు చెప్పారు. అధికంగా బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందన్నారు. ఇతర దేశాల నుంచి మనం బొగ్గును దిగుమతి చేసుకుంటున్నామని తెలిపారు. మున్ముందు దిగుమతిని తగ్గించి దేశీయంగా ఉత్పత్తిని పెంచుతామన్నారు. ఖనిజాల అన్వేషణ, తవ్వకాల ద్వారా ఉపాధి కల్పనకు కృషి చేస్తామన్నారు. బొగ్గు, గనుల మంత్రిత్వ శాఖల అధికారులతో ఒక బృందంగా నిబద్ధతతో పని చేస్తామని కిషన్ రెడ్డి అన్నారు. కాగా కేంద్ర మంత్రులుగా బాధ్యతలు చేపట్టిన కిషన్ రెడ్డి, బండిసంజయ్ లకు బీజేపీ నేత ఏడెల్లి అజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.

## హైదరాబాద్‌లో రో సెక్స్ రాకెట్ బ్లాస్ట్...



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 13:** హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌టాస్క్‌ఫోర్స్ ఓ హెూటల్‌లో భారీ వ్యభిచార ముఠాను ఛేదించి ముగ్గురు నిర్వాహకులను పట్టుకుంది. ఘటనా స్థలం నుంచి ఆరుగురు బాధితులను రక్షించారు. సమాచారం అందుకున్న టాస్క్ ఫోర్స్ బృందం హెూటల్‌పై దాడి చేసి సూర్యకుమారి అలియాస్ రాణి (38), కె విజయ శేఖర్ రెడ్డి (49), అర్కోకిత్ ముఖర్జీ (30)లను పట్టుకోగా, వారి సహచరులు మరో ఇద్దరు తప్పించుకోగలిగారు. "రాణి తన సహచరుల సహాయంతో త్రిపుర, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుండి మహిళలను తీసుకువచ్చి ఎస్ఆర్ నగర్ , జూబ్లీహిల్స్‌లో ఉంచుతోంది. ఖాతాదారుల అభ్యర్థన మేరకు, ఆమె వ్యభిచారం కోసం మహిళలను హెూటల్‌లు , ప్రైవేట్ ఫామ్‌హౌస్‌లకు పంపుతోంది, "అని డిసిపి టాస్క్ ఫోర్స్, రష్మీ పెరుమాల్ తెలిపారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న రూ. వారి నుంచి 89,500 నగదు, రెండు కార్లు, ఐఫోన్లు, మొబైల్ ఫోన్లు, సిమ్ కార్డులు, ఆధార్ కార్డులు, బ్యాంక్ పాస్‌బుక్‌లు, డెబిట్ కార్డులు మొదలైనవి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇదిలా ఉంటే.. ఇటీవల హైదరాబాద్‌లో డేటింగ్ స్కామ్ బయటపడింది. ఇక్కడ మహిళలు తమతో కలిసిన వారిని రెస్టారెంట్ లేదా క్లబ్‌కు తీసుకెళ్లి, ఆపై వారిని భారీగా బిల్లులు చెల్లించేలా చేసి తప్పించుకుంటారు. మహిళలు, క్లబ్‌తో సహా ముఠా ద్వారా మోసగించబడిన పురుషుల స్క్రీన్‌షాట్‌లనులోని వినియోగదారు షేర్ చేయడంతో స్కామ్ వెలుగులోకి వచ్చింది. ఢిల్లీ నుంచి అమ్మాయిలను తీసుకొచ్చి టిండర్, మరియు ఇతర డేటింగ్ యాప్స్‌తో వ్యాపారులకు, విద్యార్థులకు వల వేస్తారు. గత కొంతకాలంగా కొనసాగుతున్న అక్రమ దందా. వ్యాపారులను, విద్యార్థులను పబ్‌కి వచ్చేలా చేసి ఖరీదైన మద్యం తాగించి లక్షల రూపాయల టోకరా పెట్టారు. పబ్ ప్రతినిధులతో పాటు 8 మందిని హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు.

## గొర్రెల పంపిణీ పథకం కుంభకోణం... రంగం లోకి ఈడీ




**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 13:** గొర్రెల పంపిణీ పథకం కుంభకోణంపై ఈడీ కేసు నమోదు చేసింది. ఏసీబీ కేసు ఆధారంగా ఈడీ దర్యాప్తును ప్రారంభించింది. మనీలాండరింగ్ చట్టం కింద ఈడీ... ఈసీఐఆర్ నమోదు చేసింది. గొర్రెల పంపిణీ పథకంలో రూ.700 కోట్ల అవినీతి జరిగిందని ఏసీబీ పేర్కొంది. కేసులో పదిమంది నిందితులను ఏసీబీ అధికారులు గుర్తించారు. ఈ కుంభకోణానికి సంబంధించి పూర్తి వివరాలు ఇవ్వాలని రాష్ట్ర అధికారులకు ఈడీ డైరెక్టరేట్ లేఖ రాసింది.మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద దీనిపై విచారణ చేపట్టనున్నామని రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సమాఖ్య మేనేజింగ్ డైరెక్టర్‌కు హైదరాబాద్‌లోని ఈడీ జోనల్ కార్యాలయం సంయుక్త సంచాలకుడు లేఖ రాశారు. ఈ పథకానికి సంబంధించి పూర్తి సమాచారం ఇవ్వాలని లేఖలో పేర్కొన్నారు.

## మహిళలకు గుడ్ న్యూస్.. రాష్ట్రంలో 'మహిళా శక్తి క్యాంటీన్ సర్వీస్' లు



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 13:** సీఎం రేవంత్ ఆదేశాలననుసరించి రాష్ట్రంలో 'మహిళా శక్తి %-% క్యాంటీన్ సర్వీస్ ' లను ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. రాష్ట్రంలో క్యాంటీన్ సర్వీస్ ల ఏర్పాటుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అన్ని ప్రధాన కార్యాలయాలు, కలెక్టరేట్లు, పర్యాటక ప్రాంతాలు, దేవాలయాలు, బస్ స్టాండ్ లు, పారిశ్రామిక ప్రాంతాలలో మహిళా సంఘాల నిర్వహణలో ప్రత్యేకంగా క్యాంటీన్ లను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఇప్పటికే, "అన్న" క్యాంటీన్ల పేరుతో కేరళలో, దీదీ కా రసోయ్ అనే పేరుతొ బెంగాల్ లో నడుస్తున్న క్యాంటీన్ ల పనితీరుపై అధ్యయనం చేసినట్లు వివరించారు. రానున్న రెండేళ్లలో కనీసం 150 క్యాంటీన్లను ఏర్పాటు చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. ఈ క్యాంటీన్ ల నిర్వహణను గ్రామైక్య సంఘాలకు అప్పగించనున్నట్టు తెలిపారు. క్యాంటీన్ నిర్వహణపై ఈ సంఘాలకు ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వనున్నట్టు అన్నారు. ఈ క్యాంటీన్ ల పనితీరు, నిర్వహణ, వీటి ఏర్పాటుకు ఎంత విస్తీర్ణంలో స్థలం అవసరం, వీటి ఏర్పాటుకు రోడ్ మ్యాప్ తదితర అంశాలపై సవివరంగా ప్రణాళికను రూపొందించాల్సింగా గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్ శాఖ కమీషనర్ ను సి.ఎస్ ఆదేశించారు.

## సీఎంగా బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు... మెగా డీఎస్సీపై ఫస్ట్ సైన్




**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ , జూన్ 13:** టీడీపీ అధినేత చంద్రబాబు వేదమంత్రాల నడుమ ఏపీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం మొదటి బ్లాక్ లో ఉన్న చాంబర్ లో గురువారం సాయంత్రం 4.41 గంటలకు చంద్రబాబు సీఎంగా బాధ్యతలు అందుకున్నారు. చంద్రబాబు, నారా భువనేశ్వరి దేవుడి చిత్రపటాల వద్ద కొబ్బరికాయలు కొట్టారు.అనంతరం, చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన ముఖ్యమైన హామీలకు సంబంధించిన ఫైళ్లపై సంతకాలు చేశారు. చంద్రబాబు తన తొలి సంతకం... మెగా డీఎస్సీ ఫైలుపై చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై రెండో సంతకం చేశారు. పెన్షన్ ను రూ.4 వేలకు పెంచే ఫైలుపై మూడో సంతకం చేశారు. నాలుగో సంతకం... అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ ఫైలుపై చేశారు. ఐదో సంతకం... నైపుణ్య గణన (స్కిల్ సెన్సస్) ఫైలుపై చేశారు.కాగా, సీఎం చాంబర్ లో చంద్రబాబుకు టీడీపీ అగ్రనేతలు, అధికారులు, విద్యార్థినులు శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా రాష్ట్ర సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా కూడా శుభాకాంక్షలు తెలిపారు.మెగా డీఎస్సీలో భాగంగా 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేయనున్నారు. ఇందులో ఎస్జీటీ పోస్టులు 6,371... స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 7,725... టీజీటీ పోస్టులు 1,781... పీజీటీ పోస్టులు 286, పీఈటీ పోస్టులు 132, ప్రిన్సిపల్స్ పోస్టులు 52 ఉన్నాయి.

## మెగా డీఎస్సీ ద్వారా 10వేల టీచర్ పోస్టులు : భట్టి



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 13:** ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యాహక్కు చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఏపీలో విలీనమైన ఐదు టీఎస్ గ్రామాల భవితవ్యంపై వైఖరి చెప్పాలని రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ కోరింది. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సాంకేతికతను అందిపుచ్చుకుని నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.ఎన్ఎస్ కెనాల్ కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల పునఃప్రారంభోత్సవ కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఉపముఖ్యమంత్రి పాల్గొని విద్యార్థులకు యూనిఫారాలు పంపిణీ చేశారు. మెగా డీఎస్సీ ద్వారా 10వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నట్లు నాగేశ్వరరావు తెలిపారు. 2000 కోట్లు ఖర్చు చేయడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ మాట్లాడుతూ పాఠశాలల పునఃప్రారంభం రోజునే పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు అందించడం హర్షించదగ్గ పరిణామమన్నారు. విద్యార్థినుల యూనిఫాంలను మహిళా స్వయం సహాయక సంఘాలు తయారు చేయగా, మహిళలకు కటింగ్, బటన్, బటన్‌హెూల్ మిషన్లను ఆపరేట్ చేయడంలో శిక్షణ ఇచ్చారు.

## వార్డు మెంబర్‌గా కూడా పని చేయని నన్ను ఎమ్మెల్సీని చేశారు

- తీన్మార్ మల్లన్న భావోద్వేగం
- ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన తీన్మార్ మల్లన్న
- తన గెలుపుకు సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపిన మల్లన్న
- ఇక బాధ్యత కలిగిన మల్లన్నను చూస్తారని వ్యాఖ్య



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 13:** కనీసం వార్డు మెంబర్‌గా కూడా పని చేయని తనను పెద్దల సభకు పంపించారని తీన్మార్ మల్లన్న భావోద్వేగానికి గురయ్యారు. ఇటీవల తెలంగాణలో జరిగిన గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయన కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. ఈ రోజు ఆయన ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేశారు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆయనతో ప్రమాణం చేయించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... తన గెలుపుకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జీవితంలో తనకు వచ్చిన మొదటి అవకాశం ఇదే అన్నారు. తన గెలుపునకు ప్రతి ఒక్కరూ సహకరించారన్నారు. నిన్నమొన్నటి వరకు ఉన్న మల్లన్న వేరు... ఈరోజు నుంచి బాధ్యత కలిగిన మల్లన్నలా ఉంటానన్నారు.

## శ్రీవారి సేవలో సీఎం చంద్రబాబు ఫ్యామిలీ..



**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, జూన్ 13:** తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుచానూరులోని పద్మావతి అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. కుటుంబసభ్యులతో కలిసి పద్మావతి అమ్మవారిని సీఎం దర్శించుకున్నారు. ఆలయం వద్ద చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, ఆలయ అధికారులు స్వాగతం పలికారు. దర్శనానంతరం వేదపండితులు ఆయనకు ఆశీర్వచనం అందజేశారు. పద్మావతి అమ్మవారి దర్శనం ముగించుకున్న అనంతరం సీఎం చంద్రబాబు రేణిగుంట ఎయిర్‌పోర్టు బయలుదేరారు.రేణిగుంట నుంచి చంద్రబాబు విజయవాడకు వెళ్లనున్నట్లు సమాచారం. అక్కడ దుర్గగుడిలో అమ్మవారికి సీఎం చంద్రబాబు కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేయనున్నారు. తిరుమల నుంచి గన్నవరం విమానాశ్రయం వచ్చి నేరుగా దుర్గమ్మ దర్శనానికి రానున్నారు సీఎం చంద్రబాబు.

## హైదరాబాద్ లో ప్రముఖ సంస్థ పెట్టుబడులు..

### సీఎం రేవంత్ రెడ్డితో జపాన్ రాయబారి మీటింగ్



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 13:** సీఎం రేవంత్ రెడ్డితో జపాన్ రాయబారి సుజుకి హిరోషి భేటీ అయ్యారు. గురువారం సచివాలయంలో సీఎంతో పాటు సీఎస్ శాంతి కుమారిని సుజికి హిరోషి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలు, ప్రభుత్వ ప్రాధాన్యతారంగాలు, ఉపాధి కల్పన అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సుజుకి కి చర్చ జరిగింది. కాగా మెడికల్ టెక్నాలజీలో ప్రముఖ అంతర్జాతీయ సంస్థగా పేరొందిన జపాన్ కు చెందిన ప్రముఖ వైద్య పరికాల కంపెనీ ఒలింపస్ కార్పొరేషన్ హైదరాబాద్‌లో తన ఆర్ అండ్ డీ ఆఫ్‌షోర్ డెవలప్‌మెంట్ సెంటర్ (ఓడీసీ) ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ సంస్థతో కుదిరిన వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందంలో భాగంగా ఒలింపస్ ఈ నిర్ణయం తీసుకుంది.

## త్వరలో రాష్ట్ర పర్యటన.. మాజీ సీఎం వైఎస్ జగన్ నిర్ణయం!



**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, జూన్ 13:** ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఓటమితో డీలా పడ్డ వైసీపీ అధినేత వైఎస్ జగన్ తాజాగా సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే మళ్లీ జనంలోకి వెళ్లాలని జగన్ నిర్ణయం తీసుకున్నారట. రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తానని పార్టీ నేతలకు సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. పోలింగ్, కౌంటింగ్ తర్వాత జరిగిన దాడుల్లో గాయపడిన కార్యకర్తలను పరామర్శిస్తారట. ఈ నేపథ్యంలో రోజూ ముఖ్య నేతలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులతో భేటీ అవుతున్నారు. ఇప్పటికే పార్టీ పరంగా కమిటీలు వేసినట్లు సమాచారం.

## ఫోక్సో కేసులో....యడియూరప్పకు నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్



**ఇయ్యాల్టి న్యూస్, కర్ణాటక , జూన్ 13:** కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ నేత యడియూరప్పకు నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ అయింది. ఫోక్సో కేసులో ఆయనకు బెంగళూరు స్పెషల్ కోర్టు ఈ వారెంట్‌ను జారీ చేసింది. దర్యాప్తు సంస్థ ఆయనను అరెస్ట్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. 17 ఏళ్ల బాలికపై లైంగిక దాడి కేసులో యడియూరప్పపై కేసు నమోదయింది. ఈ కేసుకు సంబంధించి విచారణకు హాజరు కావాలని సీఐడీ... మాజీ ముఖ్యమంత్రికి నోటీసులు ఇచ్చింది. రేపు విచారణకు హాజరవుతానని ఆయన దర్యాప్తు సంస్థకు సమాధానం ఇచ్చారు.

## వింత దొంగ... చివరికి జంతువులను కూడా వదలడు ..!



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 13:** కాదేదీ కవితకు అనర్హం అన్నట్లు.. ఇక్కడ కాదేదీ చోరీలకు అనర్హం అనే నియమం పాటిస్తున్నారు దొంగలు. మీరు ఎన్నో రకాల దొంగతనాలు చూసే ఉంటారు. అక్కడ పోయింది ఎంటో తెలిస్తే షాక్ అవ్వాల్సిందే..! ఇక్కడ ఇంత దోచుకుని వెళ్లారట అని మనం నిత్యం వార్తల్లోనే చూస్తూనే ఉంటున్నాం. ఇలాంటివి ఎన్నో విన్నాం కూడా. కానీ, ఈ వెరైటీ దొంగలు వాహనాలతో పాటు కుక్కలు, గొర్రెలు, బర్రెలు, ఎద్దులు అంటూ దొరికిన ప్రతి దాన్ని దోచుకుని వెళ్లిపోతున్నారు. అలాంటిదే ఈ సంఘటన కూడా. హైదరాబాద్ మహానగరం పాతబస్తీలో దొంగతనాలు కొత్తేమి కాదు. ప్రతిరోజు ప్రతి చోట ఏదో ఒక రకంగా చిన్నాచితకా దొంగతనాలు జరుగుతూనే ఉంటాయి. దాని మీద బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడం.. వాళ్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం షరా మామూలే..! కానీ, ఇక్కడ ఏకంగా దారి వెంట వెళ్తున్న ఓ ఎద్దునే దొంగతనం చేశారు. బైక్‌పై వచ్చిన ఇద్దరు దుండగులకు ఇంటి ముందుకు కట్టేసిన ఎద్దు కనిపించింది. దాన్ని ఎలాగైనా ఎత్తుకెళ్లాలని ప్లాన్ చేశారు. మెల్లగా తాడును తీసి పట్టుకుని అక్కడి నుంచి ఎద్దుతో సహా పారిపోయారు. ఈ తతంగం అంతా అక్కడే ఉన్న సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యింది. ఇప్పుడు ఇదే విషయం పాతబస్తీ అంతటా పెద్ద చర్చనీయాంశంగా మారింది. దీనిపై స్థానికులు ఇదెక్కడి దొంగతనం అని ముక్కున వేలేసుకుంటున్నారు. మరోవైపు, పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా వివరాలను ఆరా తీస్తున్నారు.

## ఆమెకు 23.. ఆయనకు 80...
## తల్లిదండ్రులు నో చెప్పినా ముసలోడితో యువతి లవ్ మ్యారేజ్..



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 13:** ప్రేమ గుడ్డిది అని తరచుగా చెబుతుంటారు. ప్రేమ కులం, మతం, పేద, వయస్సు, సరిహద్దులకు అతీతం. తరచుగా తమకంటే 20-30 ఏళ్ల తక్కువ వయస్సు ఉన్న అమ్మాయిలను ప్రేమించి, ఆ తర్వాత ఒకరినొకరు ఇష్టపడి పెళ్లి చేసుకున్న సంఘటనలకు సంబందించిన వార్తలు అనేకం చూసి ఉంటారు లేదా వినే ఉంటారు. ప్రస్తుతం ఇలాంటి ప్రేమకథే చర్చనీయాంశమైంది అయితే ఈ కథలో ప్రియుడు, ప్రియురాలి మధ్య వయసు తేడా ఎంతగా ఉందంటే ఈ వయసులో కూడా ఎవరైనా ప్రేమలో పడే అవకాశం ఉందని తెలుసుకుని షాక్ తింటారు. ఈ వింత ప్రేమకథ చైనాలో చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళ్తే..ఈ ప్రేమకథ చైనాలోని హెబీ ప్రావిన్స్‌కి చెందినది. నిజానికి ఇక్కడ నివసించే 23 ఏళ్ల అమ్మాయి వృద్ధాశ్రమంలో పరిచయమైన 80 ఏళ్ల వృద్ధుడితో ప్రేమలో పడింది. ఆడిటీ సెంట్రల్ వెబ్‌సైట్ నివేదిక ప్రకారం హెబీ ప్రావిన్స్‌లోని రిటైర్మెంట్ హోమ్‌లో వాలంటీర్‌గా పనిచేస్తోన్న యువతికి.. 80 ఏళ్ల వృద్ధుడితో పరిచయం ఏర్పడింది. వీరిద్దరూ త్వరలోనే స్నేహితులు అయ్యారు. ఒకరితో ఒకరు మాట్లాడుతున్నప్పుడు.. వారికి చాలా సారూప్యమైన హాబీలు ఉన్నాయని, ఇద్దరూ ఒకే విధమైన విషయాలపై ఆసక్తి కలిగి ఉన్నారని గ్రహించారు. క్రమంగా సమయం గడిచిపోయింది. వీరి స్నేహం వేరే రూపం తీసుకుంది. ఇద్దరిలో ఒకరిపై మరొకరికి ప్రేమ అనే భావన ఏర్పడింది. నివేదికల ప్రకారం వృద్ధుడి పరిపక్వత, స్థిరత్వం, తెలివితేటలకు తాను ఆకర్షితురాలిని అయ్యానని అమ్మాయి చెప్పింది. అదే సమయంలో వృద్ధురాలు తాను ఆ యువతి దయ, శారీరక సౌందర్యానికి ముగ్ధుడయ్యానని పేర్కొన్నాడు. ఇద్దరూ ఒకరిపై ఒకరి ప్రేమని వ్యక్తం చేసుకుని ఇద్దరూ ఒకరినొకరు పెళ్లి చేసుకోవాలని తహతహలాడారు. అయితే వీరి పెళ్ళికి వచ్చిన సమస్య ఏమిటంటే.. ఆ యువతి కుటుంబానికి .. వృద్ధుడిని పెళ్లి చేసుకోవడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ఎందుకంటే తమ కుమార్తె తన తాత వయస్సులో ఉన్న వ్యక్తిని పెళ్లి చేసుకుని తన జీవితాన్ని గడపడానికి ఇష్టపడడం లేదు. తమ ప్రేమ, పెళ్ళికి తన కుటుంబం ఆమోదించకపోవడంతో.. ఆ యువతి తన మనసు మాటను వింది. తన తల్లిదండ్రులను విడిచిపెట్టి వృద్ధుడిని పెళ్లి చేసుకుంది. ఈ జంట ఇటీవలే వివాహం జరిగింది. అయితే ఈ వివాహానికి అమ్మాయి కుటుంబ సభ్యులు హాజరు కాలేదని తెలుస్తోంది. పెళ్లి సమయంలో ఒకరికొకరు అండగా ఉంటామని ఎటువంటి సందర్భం ఎదురైనా విడిచి పెట్టమని ప్రతిజ్ఞ చేశారు. అయితే ఈ పెళ్లిపై సోషల్ మీడియాలో నెటిజన్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆ అమ్మాయి డబ్బు కోసం ముసలి వ్యక్తిని పెళ్లి చేసుకుని ఉండొచ్చు అని అంటున్నారు.

## తిక్కలక్క కోరికలు వింటే ... మగాళ్ల గుండెలు హడల్ కావాల్సిందే...



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 13:** పెళ్లి అనేది నూరేళ్ల పంట అని అనుకుంటుంది నిన్నతరం.. అయితే నేటితరం మాత్రం వైవాహిక జీవితాన్ని ఒక ఎగతాళిగా మార్చేశారు. ఒకప్పుడు పెళ్లి చేసుకుంటే.. ఎన్ని కష్టాలు వచ్చినా కూడా.. నూరేళ్ళు ఒకరికొకరు తోడుగా ఉండాలని భావించేవారు. కానీ ఇప్పుడున్న వారి ఆలోచన అలా లేదు.. పెళ్లి అనేది వారికొక ఎలిమెంట్.. జస్ట్ నచ్చితే కలిసున్నామా.. లేకపోతే విడాకులు తీసుకుని విడిపోయామా అన్నట్టు ఉంటుంది. ఇక ఇటీవల ఇలాంటి ఓ సంఘటన ఉత్తరప్రదేశ్‌లో చోటు చేసుకుంది. పెళ్లయిన 18 నెలలకే ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఓ మహిళ విడాకుల కోసం కోర్టుకెక్కింది. సాధారణంగా ఈతరం యువతీయువకులు చిన్న చిన్న కారణాలే విడాకులు తీసుకుంటున్నారు. ఇక ఈ మహిళ విడిపోవడానికి చెప్పిన కారణం విని.. న్యాయమూర్తి సైతం షాక్ అయ్యాడు. భర్త తనను అమితంగా ప్రేమిస్తున్నాడని, తనతో అస్సలు గొడవ పడడం లేదని ఆ మహిళ విడాకులు కోరింది. విడాకులు కోరిన సదరు మహిళ.. తనతో తన భర్త చాలా మాట్లాడాలని, వాదించాలని, గొడవపడాలని కోరుకుందట. అయితే ఆమె ఎంత చెప్పినా కూడా భర్త తనపై కోపం తెచ్చుకోవట్లేదని పేర్కొంది. ఒక్కరోజు కూడా ఆమెతో గొడవ పడలేదట. దీంతో విసిగి వేసారిన ఆ మహిళ తన భర్త ప్రేమ తనను ఉక్కిరిబిక్కిరి చేస్తోందని విడాకులు కోరింది.'నా భర్త చాలా మంచివాడు. అతను నా కోసం వంట చేస్తాడు. ఇంటి పనులన్నీ చేయడంలో సహాయం చేస్తాడు. నన్ను అస్సలు ఇబ్బంది పెట్టడు. చాలా బాగా చూసుకుంటారు. ఇలా చేస్తూ.. ఆయన నన్ను తన ప్రేమలో ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాడు. మేము ఇతర జంటల వలె మాములుగా లేమనిపిస్తోంది. నా భర్త నాతో ప్రతి విషయంలో రాజీపడడం నాకు ఇష్టం లేదు' అని కోర్టులో ఆ మహిళ చెప్పింది. 'నేను తప్పు చేసినప్పుడు అతను ఎల్లప్పుడూ నన్ను క్షమించేవాడు. ఎప్పుడూ ఏదొక గిఫ్ట్ నకు తీసుకొచ్చి.. నన్ను ఆశ్చర్యపరుస్తాడు. నేను అతనితో వాదించాలనుకున్నాను. కానీ, ఒక్కరోజు కూడా నాతో అతడు వాదించలేదు, గొడవ కూడా పడలేదు' అని ఆమె పేర్కొంది. తన భర్త ఎలాంటి తప్పు చేయలేదని చెప్పింది.ఇక ఆమె వాదనలు విన్న జడ్జి.. విడాకుల పిటిషన్‌ను కొట్టిపారేశారు. ఇలాంటి నిరుపయోగమైన కారణాలకు విడాకులు మంజూరు చేయబోమని పేర్కొన్నారు. 'మీ భర్తకు కూడా మీకు విడాకులు ఇవ్వడం ఇష్టం లేదు. మీ సమస్యను మీరే పరిష్కరించుకోవాలి' అని చెప్పారు. కాగా, ఈ అంశం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## మోదీ 'తాడాసనం' చూశారా.. తన గ్రాఫిక్ వీడియో షేర్ చేసిన ప్రధాని



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ , జూన్ 13:** ఉరుకులు పరుగుల జీవితం, విద్యార్థుల్లో ర్యాంకుల కోసం పోటీతత్వం, ఉద్యోగుల కంప్యూటర్ ముందు సుదీర్ఘ సమయం కూర్చోవడం వంటి పలు కారణాలు జీవనశైలి ఆరోగ్య సమస్యలకు దారితీస్తున్నాయి. వాటి నుంచి బయటపడటానికి యోగాసనాలు చక్కని పరిష్కారమని నిపుణులు చెప్తారు. భారత ప్రధాని నరేంద్రమోదీ (మోదీ) తన జీవితంలో యోగాకు అత్యంత ప్రాముఖ్యత ఇస్తారు. దేశ ప్రజల దానిని తమ జీవితంలో భాగం చేసుకునేలా సూచనలు చేస్తారు. త్వరలో 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించనున్న తరుణంలో ఎక్స్ ఖాతాలో వీడియోను షేర్ చేశారు.ఆ వీడియో క్లిప్‌లో తాడాసనం గురించి వివరణ ఉంది. మోదీని పోలిన గ్రాఫిక్ చిత్రం ఆసనం ఎలా వేయాలో చూపుతోంది. దానివల్ల ప్రయోజనాలు చిత్రాల రూపంలో మనం చూడొచ్చు. "ఇది శరీరానికి ఎంతో మంచిది. శరీర భాగాల స్థితిని ఒకక్రమంలో ఉంచడంలో ఉపకరిస్తుంది" అని ప్రధాని ఆ వీడియోకు ఒక వ్యాఖ్యను జత చేశారు. ఈ ఆసనం.. శరీరాకృతిని మెరుగుపరుస్తుంది. ఛాతి భాగం, వెన్నెముకను దృఢపరుస్తుంది. ఏకాగ్రత పెంపునకు ఉపకరిస్తుంది. ఒత్తిడిని అధిగమించవచ్చు. నాడీమండలాన్ని మరింత బలోపేతం చేస్తుంది. కాలి మడమలు, తొడకండరాలు దృఢంగా అవుతాయి. ఎత్తులనుండే పిల్లలకు ఇది చక్కటి ఆసనమంటారు.ప్రతిఏటా జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. 10 ఏళ్ల క్రితం జూన్ 21న యోగా దినోత్సవంగా నిర్వహించాలని ఐరాసలో భారత్ ప్రతిపాదించింది. దానికి అన్ని దేశాలు ముక్తకంఠంతో ఆమోదం తెలిపాయి. "యోగాతో శారీరకంగా ఆరోగ్యంగా ఉన్నామన్న భావన కలుగుతుంది. మానసికంగా ప్రశాంతంగా ఉండగలుగుతాం. భావోద్వేగాలను కట్టడి చేయగలం. యోగా ఒక జీవన విధానం. ఇతరులు, ప్రకృతి పట్ల ప్రేమభావంతో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటాం" అంటూ దాని వల్ల కలిగే లాభాలను మోదీ ఓ సందర్భంలో వివరించారు.

## ఇటలీ కి ప్రధాని మోదీ..జీ 7 సదస్సుకు హాజరు



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 13:** కేంద్రంలో మోడీ 3.0 ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రధాని తొలి విదేశీ పర్యటనకు వెళ్లారు. ఢిల్లీ నుంచి ఇటలీకి ప్రత్యేక విమానంలో బయల్దేరారు. నేడు శుక్రవారం ఇటలీలో జరిగే జీ 7 శిఖరాగ్ర సమావేశానికి హాజరుకానున్నారు. ఈ సదస్సుకు ప్రధాని మోడీ ప్రత్యేక ఆహ్వానితుడిగా పిలువబడ్డారు. అపులియా ప్రాంతంలోని బోర్గో ఎగ్నాజియా అనే రిసార్ట్‌లో జూన్ 13 నుంచి 15వ తేదీ వరకు 3 రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. ఈ కార్యక్రమానికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మెక్రాన్, జపాన్ ప్రధాని ఫుమ్లో కిషిడా, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో, ఇటలీ మహిళా ప్రధాని జార్జియా మెలానీ తదితర అగ్రనేతలు హాజరుకానున్నారు.ఇదిలా ఉంటే జీ 7 సదస్సును ఉద్దేశించి పోప్ ఫ్రాన్సిస్ ప్రసంగించనున్నారు. జీ 7 సదస్సులో మాట్లాడే మొదటి కాథలిక్ చర్చి అధిపతిగా పోప్ ఫ్రాన్సిస్ నిలుస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ సదస్సులో ఉక్రెయిన్ యుద్ధం, గాజా సంఘర్షణపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చకు వచ్చే ఛాన్స్ ఉంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ సైతం ఓ సెషన్‌కు హాజరై తమ దేశంపై రష్యా జరుపుతున్న దాడుదల గురించిన చర్చలో పాల్గొనే అవకాశం ఉంది. కాగా జీ-7 సదస్సులో ప్రధాని మోడీ పాల్గొనడం జీ-20 ఫలితాలను అనుసరించేందుకు ఉపకరిస్తుందని విదేశాంగ కార్యదర్శి వినయ్ క్వత్రా పేర్కొన్నారు. ఇక స్విట్జర్లాండ్‌లో జరగబోయే శాంతి సదస్సులోనూ భారతదేశం ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు. అయితే భారత్ తరఫున ఎవరు హాజరవుతారనే వివరాలను క్వత్రా వెల్లడించలేదు. రెండ్రోజుల పాటు మోడీ ఇటలీలో పర్యటించనున్నారు. సదస్సులో భాగంగా అమెరికా, జపాన్, బ్రిటన్, ఫ్రాన్స్, ఇటలీ, కెనడా దేశాధినేతలతోపాటు సౌదీ యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్, అబుధాబి రాజు షేక్ మోహమ్మద్ బిన్ జాయద్, మరి కొందరు అరబ్ రాజకుటుంబీకులను మోడీ కలుసుకోనున్నారు.

## జమ్మూకాశ్మీర్ ఉగ్రదాడులపై ప్రధాని మోదీ అధ్యక్షతన హైలెవల్ మీటింగ్..



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూన్ 13:** జమ్మూ కాశ్మీర్లో వరస ఉగ్రవాదుల నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో గురువారం అత్యున్నత స్థాయి సమావేశం జరిగింది. ప్రధాని మోడీ అధ్యక్షత జరిగిన సమావేశంలో హోంమంత్రి అమిత్ షా, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, ఇతర అధికారులలో జమ్మూకాశ్మీర్ భద్రతా పరిస్థితులను గురించి సమీక్షించారు. తీవ్రవాద వ్యతిరేక చర్యల్ని ప్రధానికి వివరించారు. ఉగ్రవాద వ్యతిరేక సామర్థ్యాలను మోహరించాలని ప్రధాని కోరారు. జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాతో కూడా మాట్లాడిన ప్రధాని, కేంద్రపాలిత ప్రాంతంలో పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. స్థానిక యంత్రాంగం చేపడుతున్న చర్యలను మనోజ్ సిన్హా ప్రధానికి వివరించారు. గత ఆదివారం నుంచి జమ్మూ కాశ్మీర్లో వరసగా ఉగ్రవాద ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఆదివారం ఖత్రా నుంచి శివ్ ఖోరీ ఆలయానికి యాత్రికులతో వెళ్తున్న బస్సుపై రియాసీ జిల్లాలో ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో బస్సు లోయలో పడి 10 మంది మరనించారు. మంగళవారం సాయంత్రం కథువా జిల్లాలోని సైదా గ్రామంలో ఇద్దరు ఉగ్రవాదులు ఇళ్లపై కాల్పులు జరపడంతో అప్రమత్తమైన భద్రతా బలగాలు ఆపరేషన్ చేపట్టి ఇద్దరు ఉగ్రవాదుల్ని హతమార్చింది. ఒక జవాన్ వీర మరణం పొందారు. మంగళవారం అర్ధరాత్రి దోడా జిల్లాలోని చెక్ పోస్టుపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఐదుగురు భద్రతా అధికారులకు గాయలయ్యాయి. ఈ నేపథ్యంలో సమీప ప్రాంతాలను భద్రతా బలగాలు జల్లెడ పడుతున్నాయి. దట్టమైన అడవులు, కొండలతో కూడిన ఈ ప్రాంతంలో ఉగ్రవాదుల ఏరివేత కార్యక్రమం జరుగుతోంది. ఇదిలా ఉంటే బుధవారం దోడా జిల్లాలో మరోసారి భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది. వరసగా మూడు రోజుల వ్యవధిలో నాలుగు ఘటనలు జరగడంతో జమ్మూకాశ్మీర్ వ్యాప్తంగా హై అలర్ట్ నెలకొంది. మరోవైపు భద్రతా బలగాలపై దాడులు జరిపేందుకు ఉగ్రవాదులు ప్లాన్ చేసినట్లు ఇంటెలిజెన్స్ నుంచి సమాచారం అందింది.

## చిత్త కార్తె కుక్కలు....కదులుతున్న రైల్లో అందరి ముందే ఘాటు రొమాన్స్




**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 13:** ప్రేమ నిజంగా గుడ్డిదనే చెప్పాలి. ఈ మధ్యకాలంలో ప్రేమికులు రెచ్చిపోతున్నారు. బస్సు, రైలు, మెట్రో ట్రైన్, పార్క్ ఇలా బహిరంగ ప్రదేశాలు ఏదైనా కూడా.. కొంతమంది ప్రేమికులు రెచ్చిపోయి మరీ.. జనాలు తిరిగే ప్రాంతాల్లో అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు. ఇక వారు చేసే ఈ చెత్త పనుల వల్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అందుకు సంబంధించిన పలు వీడియోలు సైతం.. ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటం మనం చూస్తూనే ఉంటాం. ఆ వీడియో చూస్తే మీరు షాక్ అవ్వడం ఖాయం.వైరల్ వీడియో ప్రకారం.. ఇద్దరు ప్రేమికులు రైలులో అందరి ముందు రొమాన్స్ చేయడమే కాకుండా.. తోటి ప్రయాణికులను ఇబ్బంది పెడుతున్నారు. రైలులోని స్లీపర్ కోచ్‌లో ఒకే సీటుపై పడుకుని వీరిద్దరూ ప్రేమలో మునిగిపోయారు. టికెట్ చెకింగ్‌కు వచ్చిన టీసీ కూడా వారిని చూసి దెబ్బకు కంగుతిన్నాడు. అతడు అక్కడే ఉన్నా కూడా.. ఈ ప్రేమ పక్షులు ఇద్దరూ తమ అసభ్య పనిని ఆపలేదు. కాగా, ఇందుకు సంబంధించిన వీడియో ఇంటర్నెట్ వేదికగా వైరల్ అవుతోంది. దీనిని చూసిన నెటిజన్లు వరుసపెట్టి కామెంట్స్‌తో హోరెత్తిస్తున్నారు. 'అది రైలా.. లేక ఓయో రూమా' అంటూ కామెంట్ పెడుతున్నారు. ఈ వీడియోకు ఇప్పటివరకు లక్షల్లో వ్యూస్ వచ్చిపడుతుండగా.. లేట్ ఎందుకు మీరూ ఈ వీడియోపై ఓ లుక్కేయండి.

## మోదీ సర్కార్ నిర్వాకంతో అంధకారంలో 24 లక్షల మంది విద్యార్థుల భవితవ్యం : ఖర్గే



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూన్ 13:** నీట్ పరీక్షలో జరిగిన అక్రమాల విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యంగా కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే విమర్శలు గుప్పించారు. మోదీ సర్కార్ నిర్వాకంతో నీట్ పరీక్ష రాసిన 24 లక్షల మంది విద్యార్థుల భవితవ్యం గందరగోళంగా మారిందని దుయ్యబట్టారు.నీట్ పరీక్షలను మళ్లీ నిర్వహించాలని, పేపర్ లీకేజ్ సహా పలు అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. నీట్ పరీక్షలో గ్రేస్ మార్కులు ఒక్కటే సమస్య కాదని, ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని, అవినీతి వంటి ఎన్నో లోటుపాట్లు, అవకతవకలు చోటుచేసుకున్నాయని ఖర్గే ఆరోపించారు. పరీక్షా కేంద్రాలు, కోచింగ్ కేంద్రాలు కుమ్మక్కయ్యాయని ఖర్గే అన్నారు. డబ్బులు చెల్లించి పేపర్ తీసుకునే గేమ్ నడిచిందని దుయ్యబట్టారు. నీట్ స్కామ్‌లో సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సమగ్ర దర్యాప్తు జరిపించాలని, ఈ కుంభకోణానికి కేంద్ర ప్రభుత్వం, ఎన్‌టీఏ బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

## జాతీయ భద్రతా సలహాదారుగా మూడవ సారీ అజిత్ దోవలే



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ వెబ్ డెస్క్, జూన్ 13:** అజిత్ దోవల్ మళ్లీ జాతీయ భద్రతా సలహాదారుగా నియమితులయ్యారు. మూడవసారి ఆయన ఆ పదవిని చేపట్టనున్నారు. ఇక ప్రధాన మంత్రికి ప్రిన్సిపల్ సెక్రటరీగా డాక్టర్ పీకే మిశ్రాను నియమించారు. ఈనెల 10వ తేదీ నుంచి ఆ నియామకం అమలులోకి రానున్నట్లు అపాయింట్స్ కమిటీ తెలిపింది. పదవీకాలం సమయంలో పీకే మిశ్రాకు క్యాబినెట్ మంత్రి హోదా ర్యాంక్ ఇవ్వనున్నారు. ప్రధాని మోదీకి సలహాదారులుగా అమిత్ ఖేర్, తరుణ్ కపూర్‌లను నియమించారు. రెండేళ్ల కాలపరిమితి కోసం ఆ ఇద్దర్నీ నియమించారు.

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

చూసి ముర్వాలే

శుక్రవారం 14, జూన్ 2024




## ఎన్టీఆర్ అభిమానులకు పండగే.. చెప్పిన తేదీ కంటే రెండు వారాల ముందుగానే దేవర



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 13:** ఎన్టీఆర్ నటిస్తున్న చిత్రం దేవర. కొరటాల శివ దర్శకత్వంలో ఫుల్ మాస్ యాక్షన్ ఎంటర్టైన్ గా రూపుదిద్దుకుంటుంది. జాన్వీకపూర్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాని రెండు భాగాలుగా విడుదల చేయనున్నారు. తొలి భాగం దేవర పార్ట్ 1 సినిమా రెండు వారాల ముందుగానే విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం తెలిపింది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 27న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. వాస్తవానికి ఈ సినిమాను దసరా కానుకగా అక్టోబర్ 10న విడుదల చేయనున్నట్లు గతంలో తెలిపింది.వాస్తవానికి .. పవన్ కళ్యాణ్ ‘ఓజి’ సెప్టెంబర్ 27న విడుదల కావాల్సి ఉంది. అయితే.. అసెంబ్లీ ఎన్నికల్లో పవన్ బిజీగా ఉండడం, ఇప్పుడు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడంతో ప్రస్తుతం సినిమాలకు కొంత విరామం ఇచ్చాడు. దీంతో అనుకున్న సమయానికి ఓజీ షూటింగ్ పూర్తి కావడం కష్టమే. పవన్ సినిమా విడుదల కావడం అనుమానంగా మారడంతోఆ తేదీని ఎన్టీఆర్ లాక్ చేసుకున్నారు. చెప్పిన తేదీ కంటే రెండు వారాలు ముందుగానే వస్తుండడంతో ఎన్టీఆర్ అభిమానులు తెగ సంతోషపడిపోతున్నారు.



బికినీలో ఓ రేంజ్ లో నాగిని బ్యూటీ..... మౌనీరాయ్ లేలేత అందాలు

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 13:బికినీ వేసుకొని లేలేత అందాలతో నాగిని బ్యూటి ఓ రేంజిలో గ్లామర్ ట్రీట్ ఇచ్చింది... తాజా మౌనీ రాయ్ హాట్ పిక్స్ నెట్టింట్లో వైరల్ గా మారాయి.



## దిశా పటానీ బర్త్‌డే .. గ్లామరస్ హీరోయిన్‌గా అదరగొడుతూ..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 13:** బాలీవుడ్ నటి, హాట్ బ్యూటీ దిశా పటానీ గురించి ప్రత్యేకం పరియం అవసరం లేదు. వెండితెరపైనే కాదు సోషల్ మీడియాలో ఈ భామ అందాల అరబోస్తూ రచ్చ చేస్తుంది.మూవీ అప్‌డేట్ కోసం వెయిట్ చేస్తున్నంతగా ఈ భామ కొత్త పోస్ట్ కోసం ఫాలోవర్స్ వెయిట్ చేస్తుంటారు. అంతగా ఈ భామ తన హాట్‌నెస్‌తో కుర్రకారుకు నిద్రలేకుండ చేస్తోంది. ఇదిలా ఉంటే గురువారం దిశా పటానీ పుట్టిన రోజు. జూన్ 13న ఈ భామ 32వ పడిలో అడగుపెట్టింది. మరోవైపు సోషల్ మీడిమాలోనూ ఫుల్ యాక్టివ్‌గా ఉంటుంది. తరచూ తన గ్లామరస్ ఫోటోలు, బికినీలో లుక్ షేర్ చేస్తూ నెట్టింట అందాల రచ్చ చేస్తుంది.



## ఎక్కడ తగ్గాలో ఎక్కడ నెగ్గాలో చీరకు తెలుసు ..'రాశి' పోసిన అందాలు

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 13: హీరోయిన్ రాశి ఖన్నా లేటెస్ట్ గా బ్లాక్ శారీతో కొన్ని ఫొటోలను ఇన్?స్టాలో షేర్ చేసింది. ఈ ఫొటోస్ లో రాశీఖన్నా చాలా కొత్తగా కనిపిస్తోంది....ఎంట్రీ ఇచ్చిన కొత్తలో బబ్లీగా కనిపించిన రాశీ ఖన్నా..క్రమంగా తన లుక్ మార్చేసుకుంది. ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో ఫొటోస్ పోస్ట్ చేస్తోంది. చీరకట్టులో సెగలు రేపుతూ కెమెరా ముందు ఫోజులిచ్చింది..

## అందాలన్నీ ‘రాశి’ పోసినట్లుగా.. ‘ప్రసన్నవదనం’ బ్యూటీ గ్లామర్ ట్రీట్..



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 13:** నటి రాశి సింగ్ ఈ మధ్య సోషల్ మీడియాలో అందాల రచ్చ చేస్తూ కుర్రకారు మతిపోగోడుతుంది.ఇటీవల సుహాస్ హీరోగా వచ్చిన ప్రసన్నవదనం మూవీతో పలకరించింది ఈ బ్యూటీ 2016లోనే నటిగా తెరంగేట్రం చేసింది.మరోవైపు సోషల్ మీడియాలోనూ ఈ భామ ఫుల్ యాక్టివ్‌గా ఉంటుంది. తరచూ తన ఫోటోలు షేర్ చేస్తూ నెట్టింట హాట్ షో చేస్తూ కుర్రకారును నిద్ర లేకుండా చేస్తోంది. తాజాగా ఈ బ్యూటీ మెరూన్ చీరలో మెరిసింది. ఇందులో ఆమెను చూసి అందాలన్నీ ‘రాశి’ పోసినట్లుగా ఉందంటూ కామెంట్స్ చేస్తున్నారు.

## కేరళ విశ్వవిద్యాలయంలో సన్నీలియోన్ డ్యాన్స్.. షాకిచ్చిన వీసీ..!





**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 13:** బాలీవుడ్ నటి సన్నీ లియోన్‌కు షాక్ తగిలింది. ఓ యూనివర్సిటీలో ఆమె డ్యాన్స్ షోకు అనుమతి నిరాకరించారు. కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ క్యాంపస్‌లో జూలై 5న సన్నీలియోన్ నృత్య ప్రదర్శనను ఏర్పాటు చేశారు. అయితే.. ఈ డ్యాన్స్ షోకు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ (వీసీ) డాక్టర్ మోహనన్ కున్నుమ్మల్ అనుమతి నిరాకరించారు.ప్రోగ్రామ్ లిస్ట్‌లో ఆమె డ్యాన్స్ షోను చేర్చొద్దని ఆదేశాలు జారీ చేశారు. క్యాంపస్ లోపల లేదా వెలుపల ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడానికి యూనియన్‌ను అనుమతించబోమని ఆయన ఉద్ఘాటించారు. కాగా..ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి విశ్వవిద్యాలయ అధికారుల నుండి ముందస్తు అనుమతి పొందడంలో కళాశాల యూనియన్ కూడా విఫలమైందనట్లు తెలుస్తోంది.ఇదిలా ఉంటే.. 43 ఏళ్ల సన్నీలియోన్ ‘జిస్మ్ 2’, ‘జాక్‌పాట్’, ‘షూటౌట్ ఎట్ వడాలా’, ‘ రాగిణి ఎంఎంఎస్ 2’ వంటి బాలీవుడ్ చిత్రాలలో నటించింది . ఆమె ఇటీవల మలయాళ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టింది. ముహూర్తం పూజ చేస్తున్న వీడియోను ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. కాగా.. ఈ సినిమాకు ఇంకా పేరును ఖరారు చేయలేదు.

## నటుడు పృథ్వీరాజ్‌కు షాక్.. నాన్ బెయిలబుల్ అరెస్టు వారెంట్ జారీ



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 13:** ‘30 ఇయర్స్ ఇండస్ట్రీ’ పేరిట మంచి గుర్తింపు తెచ్చుకున్న సినీనటుడు పృథ్వీరాజ్‌కు ఊహించని షాక్ తగిలింది. విజయవాడ స్థానిక ఫ్యామిలీ కోర్టు అతడికి బుధవారం నాన్ బెయిలబుల్ అరెస్టు వారెంట్ జారీ చేసింది. మనోవర్తి చెల్లించాలంటూ పృథ్వీ భార్య బలిరెడ్డి శ్రీలక్ష్మి అతడిపై ఫ్యామిలీ కోర్టులో వేసిన కేసులో ఈ పరిణామం చోటుచేసుకుంది. భార్య బలిరెడ్డి శ్రీలక్ష్మికి నెలకు రూ.8 లక్షలు చెల్లించాలని ఫ్యామిలీ కోర్టు గతంలో ఆదేశాలు ఇచ్చింది. అయితే ఈ ఆదేశాలను పాటించని పృథ్వీ హైకోర్టులో సవాలు చేశారు. కేసును పరిశీలించిన న్యాయస్థానం తాత్కాలిక ఉపశమనం కల్పిస్తూ భార్యకు నెలకు రూ.22వేల చొప్పున చెల్లించాలని ఆదేశించింది. అప్పటి వరకు ఉన్న బకాయిలు మొత్తం చెల్లించాలని స్పష్టం చేసింది. అయితే పృథ్వీరాజ్ హైకోర్టు ఆదేశాలను కూడా ఖాతరు చేయలేదు. దీంతో భార్య శ్రీలక్ష్మి తన న్యాయవాదులు సుంకర రాజేంద్రప్రసాద్, సప్పా రమేష్, సీహెచ్ వడ్డీకాసులును సంప్రదించి ఫ్యామిలీ కోర్టులో పిటిషన్ వేశారు. పృథ్వీరాజ్ కోర్టుకు హాజరుకాకుండా కేసు వివరాలను ఒక దినపత్రికలో ప్రకటన చేశారని, కోర్టుకు హాజరుకావడం లేదని లాయర్లు పిటిషన్‌లో వివరించారు. ఫ్యామిలీ కోర్టు జడ్జి బుధవారం పిటిషన్‌ను పరిశీలించారు. పృథ్వీరాజ్‌కు నాన్‌బెయిలబుల్ అరెస్ట్ వారెంటు జారీ చేశారు. దీంతో పృథ్వీరాజ్ చిక్కుల్లో పడ్డట్టు అయింది.

Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838